GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA



ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 80 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
మంగళవారం 22 అక్టోబర్ 2024

RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepalleguden, Kadapa, Ongole

## సర్టిఫికెట్ల కష్టాలకు చెక్..
## వాట్సప్ ద్వారానే పౌర సేవలు: మంత్రి లోకేశ్

ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి.
ఈ మేరకు మెటా- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది.



దిల్లీ, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్): ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. "విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశా. మొబైల్ ద్వారానే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చా. ఇచ్చిన హామీ మేరకు వాట్సప్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని మంత్రి లోకేశ్ తెలిపారు.

### ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం: మెటా ఇండియా

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని 1 జనపథ్లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్, నటాషా, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్, ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు.

## విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానించాలి :మంత్రి నారాయణ

కేంద్రమంత్రి మనోహర్లాల్ ఖట్టర్ ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మంగళవారం ఢిల్లీలో భేటీ అయ్యారు.



దిల్లీ, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్): కేంద్రమంత్రి మనోహర్లాల్ ఖట్టర్ ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మంగళవారం దిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలకంగా చర్చించారు. విశాఖ, విజయవాడ మెట్రోపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్రమంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్టు టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభుత్వం మారడంతో మెట్రో ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరించింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్పీ రామకృష్ణారెడ్డిని నియమించారు. విజయవాడలో లైట్ మెట్రోకు మళ్లీ ప్రతిపాదిస్తున్నారు. పీఎన్బీఎస్ నుంచి ఒక కారిడార్ ఏలూరు రోడ్డులో, మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘ పైవంతెన ఎన్హెచ్ఎఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.

## కాళేశ్వరంపై రేపటి నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్


హైదరాబాద్, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్): కాళేశ్వరం వ్యవహారంలో రేపటి నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారంగా విచారణ జరగనుంది.



## డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్: సీఎం చంద్రబాబు

ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

మంగళగిరి, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్): డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు.



మంగళగిరిలోని సీకే కన్వెన్షన్లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. "ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించాం. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగి-స్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాం" అని చంద్రబాబు తెలిపారు.

## ఆ పరిస్థితి వస్తేనే బలగాల ఉపసంహరణ: ఆర్మీ చీఫ్

చైనా సరిహద్దులో బలగాల ఉప సంహరణపై ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పందించారు.



దిల్లీ, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్): 2020 కంటే ముందున్న పరిస్థితి ఏర్పడితేనే బలగాలను వెనక్కి రప్పిస్తామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. "ఏప్రిల్ 2020 ముందునాటి యథాతథ స్థితికి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాం. ఆ తర్వాతే బలగాల ఉపసంహరణ, ఎల్ఏసీ వద్ద సాధారణ నిర్వహణను పరిశీలిస్తాం. 2020 నుంచి మా వైఖరి అదే.

చైనాతో సరిహద్దుల్లో విశ్వసనీయతను పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. బఫర్ జోన్లోకి ప్రవేశించబోమని ఒకరికొకరం భరోసా ఇచ్చుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఆయన స్పందన వచ్చింది. తాజా ఒప్పందం ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం విలేకరుల సమావేశంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. "వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. గత కొన్ని వారాలుగా దౌత్య, సైనిక సంధానకర్తలు జరుపుతున్న చర్చల ఫలితంగా ఈ పురోగతి చోటుచేసుకుంది" అని ఆయన తెలిపారు. రష్యాలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు మంగళవారం ప్రధాని మోదీ బయల్దేరతారనగా ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రకటన వెలువడటం గమనార్హం. సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్తో మోదీ భేటీ అయ్యే అవకాశాలున్నాయని దౌత్య వర్గాలు పేర్కొంటున్నాయి. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. కానీ ఆ సంఖ్యను వెల్లడించలేదు. చాలా నెలల తర్వాత ఐదుగురు చనిపోయినట్లు అధికారికంగా అంగీకరించింది. ఘర్షణల నేపథ్యంలో ఇరు దేశాలు ఎల్ఏసీ వెంబడి భారీ స్థాయిలో బలగాలను మోహరించాయి. అప్పటినుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### ఒప్పందాన్ని ధ్రువీకరించిన చైనా..

తూర్పు లద్దాఖ్లోలో ప్రతిష్టంభనకు ముగింపు పలికేందుకు భారత్తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని మంగళవారం చైనా ధ్రువీకరించింది. సరిహద్దు సంబంధిత సమస్యలపై మిలిటరీ, దౌత్య మార్గాల ద్వారా రెండు దేశాల మధ్య కొంతకాలంగా సంప్రదింపులు కొనసాగాయని తెలిపింది. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి భారత్తో కలిసి పనిచేస్తామని వెల్లడించింది.



## తెలంగాణలో మోస్తరు వర్షాలు..
## హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

తమిళనాడు పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగిన ఆవర్తనం మంగళవారం బలహీనపడింది.



హైదరాబాద్, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్): తమిళనాడు పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగిన ఆవర్తనం మంగళవారం బలహీనపడింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. ఇవాళ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్ తో పాటు కామారెడ్డి జిల్లాలకు వర్ష సూచన ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో కొనసాగిన అల్పపీడనం పశ్చిమ వాయువ్యదిశగా కదులుతూ మంగళవారం ఉదయం వాయుగుండంగా మారింది. ఇది పశ్చిమ వాయువ్యదిశగా కదులుతూ మరింత బలపడి ఈ నెల 23న తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఇది వాయువ్య దిశగా కదులుతూ 24న ఉదయానికి తీవ్ర తుపానుగా ఉధృతి చెంది ఒడిశా-పశ్చిమబెంగాల్ తీరాన్ని 24న రాత్రి లేదా 25న ఉదయం పూరి, సాగర్ ఐలండ్స్ మధ్య దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. దీని ప్రభావం తెలంగాణపై ఉండే అవకాశం లేదని అధికారులు తెలిపారు.

## ఎవరో దుండగులు మా ర్యాలీలో చొరబడి కుట్ర చేశారు :ఈటల రాజేందర్

ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు.

హైదరాబాద్, అక్టోబర్ 22, (రిపబ్లిక్ న్యూస్): ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఇటీవల సికింద్రాబాద్లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోంది" అని ఈటల అన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# నంద్యాల కలెక్టర్ కార్యాలయ ఏఓ దక్కా రవికుమార్ పై సిబిసిఐడి విచారణకు ఆదేశించిన రాష్ట్ర హై కోర్టు

నంద్యాల, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): ఒక ఆర్ఓఆర్ కేసులో చనిపోయిన వ్యక్తి విచారణకు వచ్చినట్లు స్టేట్ మెంట్ ఇచ్చినట్లు రికార్డు చేసి ఆర్ఓఆర్ ఆర్డర్ ను అప్పటి ఉయ్యాలవాడ తహసీల్దార్ దక్కా రవికుమార్ జారీ చేశాడు.వాస్తవానికి సదరు వ్యక్తి తోట వెంకటేశ్వర రెడ్డి 22.09.2014 చనిపోయారనీ బాధితులు ఆరోపిస్తున్నారు.తహసీల్దార్ దక్కా రవికుమార్ జారీ చేసిన ఆర్ఓఆర్ ఆర్డర్ పైన కోర్టును బాధితులు ఆశ్రయించారు.డిఆర్ఓ దగ్గర నడుస్తున్న అపిల్ ని రద్దు చేయమని , డిపార్టుమెంటల్ విచారణ చేయించమని హై కోర్టుకు బాధితులు కోరారు.తహసీల్దార్దక్కా రవి కుమార్ ప్రాథమికంగా అధికార దుర్వినియోగం కి పాల్పడ్డారని నమ్మిన హై కోర్టు తదుపరి మూడు వారాలలోపు సిబిసిఐడి విభాగం విచారణ జరిపి సీల్డ్ కవర్ లో నివేదిక సమర్పించాలని హై కోర్టు ఆదేశించింది. ఆ రికార్డ్ లను వెంటనే సిబిసిఐడి స్వాధీనం చేసుకోవాలని హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది.రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ మొదలుకొని నంద్యాల జిల్లా కలెక్టర్ ని కలుపుకొని ఉయ్యాలవాడ తహసీల్దార్ కార్యాలయం లోని అధికారులు , రూపానగుడి గ్రామ ఉద్యోగులను కేసులో నిందితులుగా బాధితులు చూపించారు.

# మంద కృష్ణ మాదిగతోనే మాదిగలకు ఆత్మగౌరవం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె.వి.రమణ

పాములపాడు అక్టోబర్ 21 (రిపబ్లిక్ న్యూస్): మాదిగ జాతి ఆత్మగౌరవపోరాటంలో భాగంగా మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న ఆశయాల కోసం మాదిగ జాతి ఉద్యమంలో భాగంగా కమిటీల నిర్మాణం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు నాలుగు నెలల క్రితం గాయపడిన నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు మరియు.పాములపాడు మండల నాయకులు శేఖర్ లను పాములపాడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బి.మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు కె.వి.రమణ మాదిగ ప్రస్తుత నందికొట్కూరు. మండలం.ఇన్చార్జి, జిల్లా సీనియర్ నాయకులు ప్రేమరాజు, కొండే పోగు నాగరాజు, జిల్లా నాయకులు వీరగలరాజ్యం నందికొట్కూరు నియోజకవర్గం నాయకులు అడ్డాకుల ప్రసాద్, కొత్తపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనకం నాగన్న సందర్శించి మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా కమిటీ నిర్ణయం మేరకు ఆర్థిక చేయూతను అందించడం జరిగింది. ఈ సందర్భంగా యాక్సిడెంట్లో గాయపడిన ఎమ్మార్పీఎస్ నాయకులు కె.నాగరాజు, కె.శేఖర్ మాట్లాడుతూ జాతి ఆత్మగౌరవం ముఖ్యం అన్నారు. మా ఆరోగ్యం కన్నా, అన్న ఆరోగ్యం ముఖ్యమని వారు తెలియజేయడం జరిగింది. మాదిగ జాతి భవిష్యత్తు మంద కృష్ణ మాదిగపై ఆధారపడి ఉన్నందున ఆయన ఆరోగ్యం ముఖ్యమని వారు తెలియజేయడం జరిగింది. అన్నా ఆదేశాల ప్రకారం జిల్లా మరియు తాలుక నాయకులు మా కుటుంబాలను సందర్శించడం మాకు ఎంతో సంతోషకరంగా ఉ ందని వారు ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో బానకచర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు సంకటి రత్నమయ్య, వేంపెంట సీనియర్ నాయకులు మద్దూరి విశ్వనాథం నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# పత్తి మార్కెట్ యార్డుకు సెలవు

**వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం పత్తి మార్కెట్ యార్డ్కు సెలవు ప్రకటిస్తున్నట్లు యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి మంగళవారం తెలిపారు.**



ఆదోని, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం పత్తి మార్కెట్ యార్డ్కు సెలవు ప్రకటిస్తున్నట్లు యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి మంగళవారం తెలిపారు. కాగా సోమవారం 12వేలు, మంగళవారం పదివేల క్వింటాళ్ల పత్తి రావడంతో తూకాలు వేసి సరుకు తరలింపు ఆలస్యం ఏర్పడడంతో మార్కెట్ యార్డులో పత్తి దిగుబడులు నిలిచిపోయాయి అన్నారు. దీంతో కమిషన్ ఏజెంట్లు విన్నపం మేరకు సరుకు తరలింపుకు సమయం అవుతుండడంతో బుధవారం పత్తి మార్కెట్కు మాత్రమే సెలవు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఇతర పంట దిగుబడుల వ్యాపారాలు యధావిధిగా కొనసాగుతాయి అన్నారు. పత్తి రైతులు ఇది గమనించాలని కోరారు.

# 200 ఎకరాలకు పైగా ఎస్ఆర్బిసి కెనాల్ వెంట బీడుభూమి

■ భూ రీ సర్వే సమస్యలపై 38 దరఖాస్తులు

■ 15 రోజుల్లోగా భూ సమస్యలపై పరిష్కారం -తాసిల్దార్

పాణ్యం, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): గతంలో జరిగిన భూరి సర్వే సమస్యలపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఆలమూరు గ్రామంలో భూ సర్వే సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన గ్రామసభలో 38 దరఖాస్తులు వచ్చాయన్నారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వే భూ సమస్యల పరిష్కారానికి 15 రోజుల్లో గా చక్కని పరిష్కార మార్గం అధికారులు చూపుతారు అన్నారు.






యాదృచ్ఛికంగా సాగుభూమి విస్తీర్ణం గతంలో ఉన్న పాస్ బుక్ లోని విస్తీర్ణం ఎంతో కొంత తేడా ఉంటుంది తప్ప మరే ఇతర ఇబ్బంది ఉండదని తాసిల్దార్ తెలిపారు. గ్రామంలోని ఎస్సార్ బీసీ కాలువ వెంట ఉన్న సుమారు 250 కి పైగా ఎకరాల భూమి పిచ్చి మొక్కలతో విపరీతమైనటువంటి నీటి ప్రవాహంతో బీడు భూమిగా మారిందని రైతులు తాసిల్దారు ముందు వాపోయారు. సంబంధిత ఎస్ఆర్బిసి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఎస్ఆర్బిసి కెనాల్ వెంట ఉధృతంగా ప్రవహిస్తున్నటువంటి వృధా నీటిని అరికట్టేందుకు చక్కని పరిష్కార మార్గాన్ని ఆలోచించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.త్వరలో సాగునీటి సంఘం ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లోని గ్రామ వీఆర్వోల ద్వారా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నామని పది రోజుల్లోగా ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాలని కొత్తగా ఓటర్లను నమోదు చేసుకునే వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్ రెడ్డి, ఆర్ ఐ రాము, మండల సర్వేయర్ నాగరాజు, సర్పంచ్ మనోహర్ ,టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ గోవిందరెడ్డి, వీఆర్వో పద్మావతి, గ్రామ సర్వేయర్ నాగరాజు కందికాయ పల్లె గ్రామ సర్వేయర్ మౌనిక,రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# చేతి వృత్తిదారులకు 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలి

**50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పథకాన్ని అమలు చేయాలి**

నంద్యాల, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్ర జనాభాల 30 శాతం ఉన్న చేతి వృత్తిదారులకుబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల రూపాయలు తగ్గకుండా 50 శాతం సబ్సిడీతో సొంత పూచికత్తుపై రుణాలు ఇవ్వాలని. 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు పేదల పెన్షన్ పథకంద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుదారులకు రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించి ఉప ప్రణాళిక ద్వారా నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ తో ఆంధ్ర ప్రదేశ్ చేతివృత్తిదారుల సమాఖ్య నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా బీసీ సహకార కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సూపర్డెంట్. గోవర్ధన్కి డిమాండ్స్ కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేతివృత్తుదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సభ్యులు కే రంగస్వామి కే రాఘవేంద్ర. బాల నరసింహులు. తెలిపారు. ఈ సందర్భంగాపై నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర జనాభాలో 30 శాతం ఉన్న 28 రకాల పైగా ప్రజలు ఎంతో నైపుణ్యంతో సమాజానికి తమ చేతి వృత్తుల తో పనులు చేసుకుంటూ జీవితం గడుపుతున్నారని సేవల అందిస్తున్నప్పటికీ ఆర్థికంగా అని ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైయస్సార్ పి ప్రభుత్వంలో చేతి వృత్తి పనులకు తగిన సం- అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము చేతి వృత్తుదారుల ఆదుకునేందుకు పై డిమాండ్లను అమలు చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తుదారుల సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించేందుకు




-క్షేమం చేస్తామని గొప్పలు చెబుతూ 56 కార్పొరేషన్ చైర్మన్ లను నియమించి ఒక్క రూపాయి కూడా చేతివృత్తుల దారులకు నిధులు కేటాయించకపోవడం దారుణమని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ వాగ్దానంతో పేదలను చేతి వృత్తిదారులకు ఆదుకుంటామని నాలునెలలు గడుస్తున్నప్పటికీ ఏమాత్రం కార్యాచరణ అమలు చేయకపోవడం బాధాకరమని సన్నద్ధమవుతున్నామని పై నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా నాయకులు ఎం వెంకటేశ్వర్లు పి. నాగరాజు. ఎం బాలకృష్ణ ఎం శ్రీకాంత్.పి రంగస్వామి ఎం వెంకటేశ్వర్లు ఎం. సుబ్బరాయుడు. బి. పవన్ కుమార్. నరసింహం. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల త్యాగరాజ స్వామి దేవస్థానం నందు ధన్వంతరి స్వామి జయంతి వేడుకలు

**ఆలయ చైర్మన్ ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు**

నంద్యాల, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలో స్టేట్ బ్యాంక్ కాలనీలోని త్యాగరాజ నగర్ నందు శ్రీశ్రీ శ్రీ సీతారాను లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు నాయిబ్రాహ్మణ కులదైవమైన వైద్యనారాయణ శ్రీ భగవాన్ ధన్వంతరి స్వామి జయంతి తేది 29-10-2024వ తేది మంగళవారం జరుపుటకు బ్రాహ్మణోత్తములచే నిర్ణయించడమైనది. తేది 29-10-2024 మంగళవారం ఉ 8-00 గం..నుండి ధన్వంతరి స్వామి అభిషేకము, హెూమము తదితర పూజా కార్యక్రమములు జరుపబడును, ఆయుర్వేద వైద్యులకు, వాయిద్యకారులకు, పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడును. కావున భక్తులందరు, బంధుమిత్రులు అందరూ సదరు కార్యక్రమము యందు పాల్గొని జయప్రదం చేసి తీర్థ ప్రసాదములు గైకొని ధన్వంతరి స్వామి భగవంతుని కృపకు పాత్రులు కాగలరు.



# వలస వెళ్లి మృత్యు ఒడికి...

**భర్త, పిల్లలతో కలసి సిమెంట్ పనికి వెళ్లి అక్కడే మృత్యుఒడకి చేరిన సంఘటన మండలంలోని ఐనకల్లు గ్రామంలో చోటు చేసుకుంది.**

ఆస్పరి, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): ఉన్న ఊరు వదలి పొట్ట కూటికోసం భర్త, పిల్లలతో కలసి సిమెంట్ పనికి వెళ్లి అక్కడే మృత్యుఒడకి చేరిన సంఘటన మండలంలోని ఐనకల్లు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఐనకల్లు గ్రామానికి చెందిన చాకలిగోవిందు అతని భార్య మౌనిక ఇద్దరు మగపిల్లలు ఊరిలో పనులు లేక పోవడంతో అందరు కలిసి తిరుపతికి వలస వెళ్లారు. అక్కడ భార్యభర్త ఇద్దరు సిమెంట్ పనికి పోతు జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఇద్దరు పనికి పోగా భార్య సిమెంట్ కంకర కలిపే మిషన్ వద్ద పని చేస్తుండగా మిషన్లోకి ఆమె చీర చుట్టుకోవడంతో ఆమె సైతం మిషన్లోకి ఇర్కుకు పోయి అక్కడిక్కడే మృతి చెందింది. తమ కళ్లెదుటే భార్య మృత్యుఒడి చేరడంతో భర్త కన్నీరు మున్నీరయ్యారు. గోవిందు భార్య మౌనిక (23) మృతి చెందడంతో వారి ఇద్దరి పిల్లలకు అమ్మకోసం చూస్తుండటంతో అక్కడివాళ్ల మనస్సు కలచి వేసింది. ఈ విషాద సంఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది. మౌనిక మృతి చెందిన విషయం తెలియడంతో వారి కుటుంబసభ్యులు తీవ్రశోక సంద్రంలో మునిగిపోయ్యారు.

# వలస కూలీ ఉరి వేసుకొని ఆత్మహత్య

**పత్తి సుగ్గికి వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది.**



పెద్దకడబూరు, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): పత్తి సుగ్గికి వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హెచ్. మురవణి గ్రామానికి చెందిన వలస కూలీ చిన్న రంగయ్య (40) దసరా పండుగ ముగించుకుని ఇటీవల కర్ణాటకలోని రాయచూరు జిల్లాకు కుటుంబ సభ్యులు భార్య ముగ్గురు పిల్లలతో కలిసి వలస వెళ్లాడు. ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చలేక పత్తి సుగ్గికి వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# కళాశాలలో భవనం పెచ్చులూడి ఇద్దరు విద్యార్థులకు గాయాలు

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భవనం పైకప్పు పెచ్చులూడి పడిన సంఘటనలో ఇద్దరు విద్యార్థినులు గాయపడ్డారు**

ఆళ్లగడ్డ, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భవనం పైకప్పు పెచ్చులూడి పడిన సంఘటనలో ఇద్దరు విద్యార్థినులు గాయపడ్డారు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న శ్వేత అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. ఉదయం విద్యార్థులు స్టడీ అవర్లో ఉండగా భవనం పైకప్పు పెచ్చులూడి పడడంతో ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు స్వల్పంగా గాయపడగా.. మరొక విద్యార్థి శ్వేత తీవ్రంగా గాయపడింది. క్లాస్ రూమ్ లో దాదాపు 30 మంది విద్యార్థులు ఉండడంతో భయాందోళనలతో బయటికి పరుగులు తీశారు. విద్యార్థులు, కళాశాల సిబ్బంది విద్యార్థినులను ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.



# వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని ధర్నా

**నియోజకవర్గంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి వలసలు నివారించాలని సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం సోమప్ప కూడలిలో ధర్నా నిర్వహించారు.**

ఎమ్మిగనూరు, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): నియోజకవర్గంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి వలసలు నివారించాలని సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం సోమప్ప కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ఉపాధి హామీ పనులను కల్పించలేకపోవడంతో ప్రజలు సం-్దకుని పిల్లలతో సుదూర ప్రాంతాలకు వలస బాట పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంతాలలో 200 రోజులు ఉపాధి హామీ పని కల్పించి కూలీలకు ఒకరోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కౌన్సిలర్లు తెదేపాలోకి చేరిక

మున్సిపాలిటిలో వైకాపాకు చెందిన సరోజమ్మ, స్వాతి, వాహిద్ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో మంగళవారం తెదేపాలోకి చేరారు. ఎమ్మెల్యే బీవీ వారికి ఎమ్మెల్యే బీవీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెదేపాలోకి చేరుతున్నారన్నారు.

# తుంగభద్ర జలాశయానికి స్వల్పంగా పెరిగిన వరద ప్రవాహం

**ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం స్వల్పంగా పెరిగిందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు.**

హాలహర్వి, అక్టోబర్ 22 (రిపబ్లిక్ న్యూస్): ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం స్వల్పంగా పెరిగిందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువన వర్షాలు వస్తుండటంతో జలాశయానికి మంగళవారం 52,001 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 1631.92 అడుగులకు గాను 101.46 టీఎంసీల నీటి నిల్వ ఉందని పేర్కొన్నారు. జలాశయం నుంచి వివిధ కాల్వలకు, నదికి 51,309 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

